17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 19 మే 2024 | పేజీలు 9



## అనంతపురం జిల్లా ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా గౌతమీ శాలిను నియమిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో ఆయా జిల్లాల ఎస్పీలను బదిలీ చేస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు అందించింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న అమిత్ బర్దర్ ను బదిలీ చేసింది. దీంతో ఆయన స్థానంలో నూతనంగా గౌతమి శాలిని నియమించారు. ఆమె త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి

## అన్నదాన విరాళం స్వాహా

### అడ్డంగా దొరికిపోయిన హుండీ వాచర్

అవినీతి అక్రమాలకు నిలయంగా పెన్నహొబిలం క్షేత్రం

ఆలయ అధికారి కనుసన్నల్లో అవినీతి తంతు

మిగతా 08 ▸▸

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి

## కబళించిన రోడ్డు ప్రమాదం



### జిల్లా సరిహద్దులో రోడ్డు ప్రమాదం

మృతులు నగరంలోని బిందెల కాలనీకి చెందినవారు

గుత్తి/అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

అనంతపురం జిల్లా సరిహద్దు ప్రాంతంలోని బాచుపల్లి సమీపంలోని బాటసుంకలమ్మ ఆలయం వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 6మంది మృత్యువాత పడ్డారు. మృతులు నగరంలోని బిందెల కాలనీకి చెందిన అలీ సాహెబ్ కుటుంబ సభ్యులుగా స్థానికులు గుర్తించారు. వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని బిందెల కాలనీకి చెందిన అలీ సాహెబ్ (58) నగరంలోని గుత్తి రోడ్డులో గుజారి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయన రెండవ కుమారుడైన ఫిరోజ్ బాషా(28)కు ఈనెల 28వ తేదీన వివాహం నిశ్చయమైంది. దీంతో వివాహ

07 పేజీలో





కథనాలు వస్తున్నా మాకేంటి భయం

## రోగుల ప్రాణాలతో చెలగాటం



### ఎవరి వాటా వారిదేనని ధీమా

ఉన్నతాధికారులకు తప్పుదోవ పట్టిస్తున్న వైనం

ఓపి కేంద్రం వ్యవహారంలో భారీగా మారిన నగదు గోల్మాల్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల తీరుతో వారి వ్యవహారం అత్యంత దుర్భరంగా మారింది. ఆసుపత్రిలో అడుగు పెట్టిన తొలి ఘట్టమే ఓపి టికెట్ సాధించడం. దీనిని కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించేందుకు ఆయుష్మాన్ భారత్ అనే పేరుతో తీర్చిదిద్దుతోంది.

n అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ -

ఇటీవల నూతన ఓపి కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఉన్నతాధికారులు కనీస వసతులు లేకుండా ప్రారంభించారని సూర్య దినపత్రిక రోజువారి కథనాలు ప్రచురిస్తున్న కనీసం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొద్దు నిద్రను వీడి రోగులకు అందించాల్సిన సౌకర్యాల పరిస్థితి ఏంది అంటూ ప్రశ్నిస్తున్నారు. నిత్యం కథనాలు ప్రచురిస్తున్న తమకు అందే వాటా తమకు అందుతోందని దీంతో ఎవరిని పట్టించుకో అవసరం లేదంటూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వీకెండ్ ఊరికి వెళ్లే ఓ అధికారి అంతా తాను చూసుకుంటానని వారికి అభయం అందించారు. ఆసుపత్రికి ఉన్న కొద్దిపాటి గౌరవం కూడా

03

జిల్లాలో అక్షరాస్యత శాతం

## మరింత పెరగాలి



### మెరుగైన విద్య అందించేందుకు డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి

- డిఈఈ సెట్, ఎస్.ఎస్.ఈ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ , ఏపిఓఎస్ఎస్ పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఈఈ సెట్ - 2024, ఎస్.ఎస్.ఈ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు మరియు ఏపిఓఎస్ఎస్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖ మరింత కష్టపడాల్సిన

02



స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద

## అంతా కట్టుదిట్టం..

కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా ఏర్పాటు...

స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి అరుణ బాబు, జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి

లేపాక్షి/ హిందూపురం మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఈవిఎం, వివిప్యాట్ లు భద్రపరచిన బిట్ కళాశాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్ట్రాంగ్ రూమ్ ప్రాంతాలను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలక్టర్ పి అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేసి, భద్రతాపరమైన అంశాలలో సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అదేవిధంగా ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా సంబంధిత లాగ్ బుక్ లో కలెక్టర్, ఎస్పీ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా

మిగతా 05 ▸▸

అక్రమంగా వెలుస్తున్న లేఅవుట్లు..

## భూ.. ఫట్

- విచ్చలవిడిగా సాగుతున్న ప్లాట్ల విక్రయాలు...
- విడపనకల్ మండల వ్యాప్తంగా పలు పంచాయతీల్లో యదేచ్ఛగా దందా
- జాతీయ రహదారికి సమీపంలో అనుమతులు లేని వెంచర్లు
- అన్నీ తెలిసినా... ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్న అధికారులు...
- అక్రమ వెంచర్లపై కొరడా ఝుళిపించేదెవ్వరు?

పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో భూముల ధరలకు ఎప్పుడో రెక్కలొచ్చాయి. దీంతో నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాలు నివాస స్థలాలుగా మారుతున్నాయి. విడపనకల్ మండల వ్యాప్తంగా కొందరు నియమ నిబంధనలకు నీళ్లోదిలి అక్రమంగా వెంచర్లు వేస్తున్నారు. మండల పరిధిలోని మాలాపురం, గడేకల్, డోనేకల్, విడపనకల్, హంచన హాల్, వేల్పుమడుగు పంచాయతీల పరిధిలో అక్రమంగా లేఔట్లు వేసి విచ్చలవిడిగా ప్లాట్లను విక్రయిస్తున్నారు.

n అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ -





మిగతా 7లో

## నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

### ఏపీ ఎన్‌జిఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఎన్జీవో హెూం లో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు చంద్రమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని ఆయన తెలియజేశారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440013554 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

### జిల్లాలో అక్షరాస్యత శాతం

## మరింత పెరగాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అవసరం ఉందని, విద్యార్థులకు మంచిగా చదువు చెప్పాలన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో చదువు చెప్పాలని, మెరుగైన విద్య అందించేందుకు డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో జిల్లా, రాష్ట్రస్థాయి నిపుణులు ఉండాలని, పదవ తరగతి, ఇతర పరీక్షల్లో విద్యార్థుల పాస్ పర్సంటేజ్ మరింత పెరగాలన్నారు. చదువు, ఉద్యోగం అందిస్తే జిల్లా యొక్క భవిష్యత్తు మార్చవచ్చని, ఉపాధ్యాయులు ప్రేరణ కలిగించేలా విద్యార్థులకు చదువు చెప్పాలని, ప్రతి ఒక్కరు 100 శాతం పనిచేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు, సాంస్కృతిక, వ్యాసరచన, వక్తృత్వ తదితర ఎలాంటి పోటీలు జరిగినా జిల్లా విద్యార్థులు పాల్గొనేలా చూడాలని, అందులో బహుమతులు కూడా గెలవాలన్నారు. ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థిని ఒక ఉపాధ్యాయులకు మ్యాపింగ్ చేయాలని, 8వ తరగతి నుంచే విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ మొదలు పెట్టాలని, పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. పెద్ద స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, ఇందుకోసం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. దీర్ఘకాలిక కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.డిఈఈ సెట్, ఎస్.ఎస్.ఈ అడ్వాన్స్ సప్లమెంటరీ , ఏపిఓఎస్ఎస్ పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి .జిల్లాలో డిఈఈ సెట్, ఎస్.ఎస్.ఈ అడ్వాన్స్ సప్లమెంటరీ మరియు ఏపిఓఎస్ఎస్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపిఓఎస్ఎస్) ఎస్ఎస్ఈ, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ కు సంబంధించి 01.06.2024 నుంచి 08.06.2024 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 02:30 గంటల నుంచి 05:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఈకి సంబంధించి 2 పరీక్ష కేంద్రాల్లో 427 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి 5 సెంటర్లలో 964 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి 10.06.2024 నుంచి 12.06.2024 వరకు ఉదయం సెషన్ 09:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం సెషన్ 02:00 గంటల నుంచి 05:00 వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 3 కేంద్రాల్లో 379 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలను రాయనున్నారని తెలిపారు.

ఎస్.ఎస్.ఈ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, మే - 2024కు సంబంధించి మే 24వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 09:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 45 పరీక్ష కేంద్రాల్లో 585 పాఠశాలల నుంచి 13,332 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు.

డిఈఈ సెట్ - 2024 కు సంబంధించి మే 24వ తేదీన పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 1 కేంద్రంలో పరీక్ష నిర్వహిస్తుండగా, 34 మంది విద్యార్థులు, 4 శారీరక వికలాంగ విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పెట్టాలన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చినప్పుడు వారితో బాధ్యతగా వ్యవహరించాలని, వారిని ప్రోత్సహించాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఈఓ వరలక్ష్మి, ప్రభుత్వ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబీదేవి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, లేబర్ డీసీ లక్ష్మీ నరసయ్య, జిల్లా ట్రెజరీ కార్యాలయం డిడి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని శాంతినగర్‌లో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు స్వామి వారి 331వ ఆరాధన మహోత్సవంలో భాగంగా మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకం, పూజలు మరియు గణపతి, గాయత్రి, మహా విష్ణు హెూమం అశేష భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, సంఘ సభ్యులు, మహిళలు, సంఘ అధ్యక్షులు కే సంపత్ కుమార్ ఆచారి, ప్రధాన కార్యదర్శి కె. ఆదినారాయణ చారి మరియు పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు, పూజ అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.

### అంబేద్కర్ గురుకులాల్లో

### ఇంటర్ మొదటి సంవత్సరం

## మిగులు సీట్లకు కౌన్సెలింగ్

### ఉమ్మడి జిల్లా సమన్వయధికారి ఏ.మురళీకృష్ణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము, సత్యసాయి జిల్లాల్లోని అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మెదటి సంవత్సరం మిగులు సీట్లకు ఈనెల 22న బి.పప్పూరులో బాలురకు,23న బాలికలకు కురుగుంట కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాగ్‌సెట్ -2024 పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మార్కుల ఆధారంగా బాలుర కళాశాలలో 154 ఖాళీసీట్లకు, బాలికల కళాశాలలో 295 ఖాళీ సీట్లకు 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బాలురకు ఎస్సీ కేటగిరిలో 79 నుంచి 16.25 మార్కుల వరకు, జెండర్ ర్యాంకు 11 నుంచి 7569వరకు, ఎస్టీ కేటగిరిలో 58.75 మార్కుల నుంచి 20 మార్కుల వరకు జెండర్ ర్యాంకు 261 నుంచి 5730 వరకు, బీసీ కేటగిరిలో 83.75 నుంచి 55 మార్కుల వరకు జెండర్ ర్యాంకు 5 నుంచి 403 వరకు, ఓసి కేటగిరిలో 80.5 నుంచి 43.75 మార్కుల వరకు జెండర్ ర్యాంకు 19 నుంచి 1023 వరకు పొందిన బాలురకు ఈనెల 22న నార్పల మండలంలోని బి.పప్పూరు పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలికలకు సంబంధించి ఎస్సీ కేటగిరిలో 72.25 నుంచి 8.75 మార్కుల వరకు ర్యాంకు 57 నుంచి 19,371 వరకు, బీసీ సీ కేటగిరిలో 55 నుంచి 10 మార్కుల వరకు జెండర్ ర్యాంకు 425 నుంచి 18,483, ఎస్టీ కేటగిరిలో 73.75 నుంచి 16.5 మార్కుల వరకు జెండర్ ర్యాంకు 48 నుంచి 12,867, బీసీ కేటగిరిలో 81.25 నుంచి 40 మార్కుల వరకు జెండర్ ర్యాంకు 14 నుంచి 1845 వరకు, ఓసి కేటగిరిలో 83.75 నుంచి 38.75 మార్కుల వరకు జెండర్ ర్యాంకు ఆధారంగా ఈనెల 23న అనంతపురము రూరల్ మండలం కురుగుంట గురుకుల పాఠశాలలో కౌల్సింగ్ నిర్వహిస్తామని తెలిపారు. బ్రాగ్ సెట్‌లో వచ్చిన మార్కులు, ర్యాంకు ఆధారంగానే ఎంపికైన విద్యార్థుల తల్లితండ్రుల సెల్‌ఫోన్లకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న విద్యార్థులు ఆయా తేదీలల్లో ఉదయం 9 గంటలకు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట మెరిట్‌కార్డు, టెన్త్ మార్కుల జాబితా, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని తెలిపారు. పదవ తరగతి ఫెయిలైన విద్యార్థులకు కౌన్సిలింగ్ అవకాశం లేదన్నారు. 1:3 నిష్పత్తిలో సీట్ల కౌన్సిలింగ్ జరుగుతున్నందున వచ్చిన విద్యార్థిని, విద్యార్థులందరికి సీటు గ్యారంటి లేదని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే దగ్గరలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల లేదా, డిసివో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



### నేడు అనంతలో ఘంటసాల

## 101 పాటల స్వర నీరాజనం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంత నగరంలో లలిత కళా పరిషత్‌లోఎనిమిది కళా సాంస్కృతిక సంస్థలు కలిసి నిర్వహిస్తోన్న " ఘంటసాల 101 పాటల స్వర నీరాజనం" కార్యక్రమం నేడు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు 12 గంటలపాటు నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణ గా "ఘంటసాల ది గ్రేట్" సినీ నిర్మాత మరియు దర్శకులు సిహెచ్ రామారావ్ విచ్చేస్తారని తెలిపారు. అనంత నగరం లో ప్రప్రథమంగా 8 సంఘాలు కలిసి ఒకే గాయకుడు పాడిన 101 పాటలతో నిర్విరామంగా 12 గంటలపాటు స్వర నీరాజనం నిర్వహించటం ఒక అద్భుత ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. జిల్లా యావత్తు సినీ సంగీత ప్రియులు, పాత పాటల ప్రేమికులు ఘంటసాల అభిమానులు ఈ సంగీత విభావరికి హాజరై సంగీతామృతాన్నీ అస్వాదించవల్సిందిగా నిర్వాహకులు జీవి రామయ్య, గౌరవ అధ్యక్షులు పాల సముద్రం నాగరాజు, కన్వీనర్ బాలమురళీకృష్ణ ,కార్యదర్శులు సురేష్ బాబు, బృందా సుధాకర్, గౌరవ సలహాదారులు ప్రొఫెసర్ సుధాకర్ బాబు, డాక్టర్ శ్యామ సుందర్ శాస్త్రి, కార్యవర్గ సభ్యులు మహీధర, కరణం నాగేంద్ర ప్రసాద్, ఓబుల దాస్ మరియు సంస్కార భారతి సంఘం లక్ష్మి ఒక ప్రకటనలో విన్నవించారు.

### కర్ణాటక ఎక్స్ ప్రెస్ లో

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కర్ణాటక ఎక్స్ ప్రెస్ రైలు లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం



తెల్లవారుజామున చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి గుల్బర్గా కు కర్ణాటక ఎక్స్ ప్రెస్ రైలు లో బయలుదేరిన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తోటి ప్రయాణికులు గుర్తించి సమాచారాన్ని అనంతపురం రైల్వే పోలీసులకు అందించారు. దీంతో రైల్వే పోలీసులు రైలులో ఉన్న మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని మార్చురీలో భద్రపరిచారు. టికెట్ ఆధారంగా విచారణ చేస్తున్నట్లు తెలిపారు.



## బ్రహ్మంగారి ఆరాధనకు రూ. 20,000 విరాళం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలోని బ్రహ్మంగారి స్వామి ఆరధానకు రూ.20,000 రూపాయలు విరాళంను శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి శనివారం విరాళం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,అంజి, రామాంజి, రాజారెడ్డి, అనిల్, పెద్దన్న, మారుతీ, బాబు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో భాగంగా అల్లర్లకు పాల్పడితే

## కేసులు నమోదు చేస్తాం

### మండల మెజిస్ట్రేట్, ఎస్ఐ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత మరియు ఎన్నికలలో ఇప్పటివరకు నమోదైన కేసుల వ్యక్తులకు మరియు రౌడీ షీటర్లకు శనివారం పోలీస్ స్టేషన్లో మండల మెజిస్ట్రేట్/ తహసిల్దార్ హరినాథ్ రావు, ఎస్ఐ శివ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు పోస్ట్ పోల్ పిరియడ్ లో రాజకీయ పార్టీల నాయకులు శాంతి, సహనం కలిగి ఉండి గ్రామాల్లో ఎలాంటి తగాదాలు, అల్లర్లు లేకుండాశాంతియుతంగా ఉండవలెనని, శాంతి భద్రతకు విఘాతం కల్పించినచో సెక్షన్ 144 ప్రకారం రాజకీయ పార్టీ నాయకులు రెచ్చగొడితే అలాంటి వారిని హెూమ్ అరెస్టు చేస్తామని, అంతేకాక ఇతర జిల్లాల పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందన్నారు, గెలిచిన వారు అతిగా గర్వపడకూడదని, ఓడినవారు అతిగా కోప పడకూడదని, గ్రామాలలో ఎటువంటి అరాచశక్తులకు, సంఘవిద్వాంసమునకు పాల్పడినచో పోలీస్ డిపార్ట్మెంట్ నియమ నిబంధనల ప్రకారం పీడీ యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, వారు సంవత్సరం వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుంది అన్నారు, అలాగే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు ఏలాంటి నష్ట పరచకూడదన్నారు, కావున రాజకీయ నాయకులు ప్రజలు శాంతియుతంగా ఉండాలని అధికారులు తెలిపారు.



## అనారోగ్యానికి గురైన లారీ డ్రైవర్‌కు
# రూ. 10 వేలు ఆర్థిక సహాయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

లారీ డ్రైవర్లు , క్లీనర్లకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అనంతపురము లారీ డ్రైవర్స్ , క్లీనర్స్ యూనియన్ అండగా ఉంటుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,యూనియన్ గౌరవాధ్యక్షులు నారాయణస్వామి తెలిపారు. అనంతపురము లారీ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ లోని సభ్యుడు చంటి ఇటీవల కాలంలో అనారోగ్యానికి పాలైన నడవలేని పరిస్థితుల్లో ఉండడంతో, ఆరోగ్యం చూపించుకోవడానికి యూనియన్ తరపున రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి,యూనియన్ గౌరవాధ్యక్షులు నారాయణస్వామి మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధ యూనియన్ నిత్యం కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారి యోగక్షేమాలు కూడా చూస్తుందన్నారు.లారీ డ్రైవర్లు కుంటుంబాన్ని పోషించుకోవడానికి నిత్యం దూరప్రాంతాలకు సరుకు చేరవేసే పనిలోపడి వారి ఆరోగ్యాలు కోల్పోతున్నారన్నారు. ప్రమాదాల్లో మరణించిన,గాయపడిన కార్మికులకు ఆర్థిక సహాయం చేస్తూ వారి కుంటుంబాలకు లారీ డ్రైవర్స్ యూనియన్ అండగా నిలబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,యూనియన్ అధ్యక్షులు వెంకటేష్,కార్యనిర్వాహక అధ్యక్షులు మురళి,కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపుతోనే బిల్లులు ఆపేశారు
## సరెండర్ సెలవు బిల్లులు వెంటనే అందించండి

**కనేకల్లు మేజర్ న్యూస్ :** కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయములో విధులు నిర్వర్తిస్తున్న ఎం కుమార్ జూనియర్ అసిస్టెంట్, యం. మారుత్ ప్రసాద్ రికార్డు అసిస్టెంటు, హెచ్. తిరుపాల్ బిల్లు కలెక్టర్, కె. రాజేశ్వరీ శ్యానిటరీ మేస్త్రీ, జి. సుశీలమ్మ ఆఫీస్ సబార్డినేట్, మరియు కె. వెంకటేశులు స్వీపర్, పి. మల్లికార్జున స్వీపర్, సి. మల్లికార్జున స్వీపర్, హెచ్. లక్ష్మీదేవి అనుమేము 2021-22, 2022-23 మా యొక్క ఆర్జిత సెలవు జీతము బిల్లు పెట్టమని ఇన్చార్జి ఎంపీడీవో గూడెన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వున్నటువంటి ఎంపీడీవో మా వినతి పత్రాలు ఆమోదము తెలిపి సంబందిత సీనియర్ సహాయకులు అయినటు వంటి కె.హనుమంతప్ప కి ఇవ్వమని తెలుపగా మేమంతా సదరి అర్జీలను సీనియర్ సహాయకులుకు అందజేయడ జరిగినది అన్నారు. మాతో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వారి సరండర్ లీవు బిల్స్ కూడా ఒకే సారి కనేకల్లు ఉప ఖజానా కార్యాలయముకు పంపగా సదరు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వారి సరండర్ లీవు బిల్స్ మాత్రమే మంజూర్ కావడము జరిగిందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీ సిబ్బంది మాయొక్క సరండర్ లీవు బిల్స్ మాత్రం స్టేటస్ పెండింగ్ అని చూపడం జరుగుతుంది. కావున మాకు మాత్రమే ఎందుకు ఆలస్యము జరుగుతున్నదని సదరి ఉప ఖజానా కార్యాలయ అధికారి వారిని ప్రశ్నించగా సదరు అధికారు వారు మేజర్ గ్రామ పంచాయితీ సిబ్బంది బిల్లును మాత్రమే ఉమ్మడిగా పెట్టడము వల్ల ఆ యొక్క బిల్లు మూడు లక్షలు పై బడి వున్నందు వల్ల పాస్ అవ్వడము లేదని తెలిపారు అన్నారు. ఈ విషయాన్ని మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులు అయిన కె. హనుమంతప్ప ప్రశ్నించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానము తెలుపుతూ ఇక నైనా మీ పంచాయితీ సిబ్బంది నాతో సరిగా నడుచుకొని నేను చెప్పినట్లు వింటే ఇటువంటి సమస్యలు పునరా వృత్తము కాకుండా వుంటాయి జాగ్రత్త గా వుండండి అని మమల్ని హెచ్చరించారు కావున దీన్ని బట్టి చూడగా సదరి సీనియర్ సహాయకులు అంబన కె. హనుమంతప్ప గ్రామ పంచాయితీ సిబ్బంది బిల్లును ఉద్దేశ పూర్వకంగా రాకుండా చేశారన్నారు. తక్షణమో బిల్లు మంజూరు చేయాలని వారు కోరారు.







# తెల్లారిన బతుకులు

- స్వాగత తోరణం వారి ప్రాణాలను హరించింది
- ఆర్చ్ కూలి ఇద్దరు కార్మికులు మృతి
- ఒకరికి తీవ్ర గాయాలు
- నగర శివారులోని వెంచర్లో ఘటన

**కూడేరు/ అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని మనీ పాల్ పాఠశాల సమీపంలో రియల్ ఎస్టేట్ వెంచర్ కు స్వాగత తోరణం కడుతుండగా కుప్పకూలి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్ర గాయాల పాలైన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తోటి కార్మికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ కు చెందిన ఐదు మంది కూలీలు ఇటీవల నగర శివారులోని భవ్య శ్రీ కన్స్ట్రక్షన్స్ అనే రియల్ ఎస్టేట్ వెంచర్ లో పనులు చేసేందుకు వచ్చారు. శనివారం ఉదయం భవ్య శ్రీ వెంచర్ వద్ద స్వాగత తోరణం నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. అక్కడ మధ్యప్రదేశ్ ని సుర్కరి అనే ప్రాంతానికి చెందిన పూరణ్ సింగ్, ఉమరియా, తీహార్ సింగ్, సోప్ సింగ్ తో పాటు మరో కార్మికుడు పనిచేస్తున్నాడు. స్వాగత తోరణం నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించకుండా ఎలాంటి నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టారని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. శనివారం పనిచేస్తుండగా ఒక్కసారిగా తోరణం పైన స్లాబ్ వేసే క్రమంలో పక్కన ఉన్న పిల్లర్లు కూలడంతో ఒక్కసారిగా వారు కిందకు పడిపోయారు. దీంతో పూరణ్ సింగ్ ఉమరియాలు నిర్మాణ పనులు చేస్తున్న కట్టెలు స్లాబ్ సామాగ్రి ఒక్కసారిగా మీద పడడంతో వాటి మధ్య ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందారు. తీహార్ సింగ్ అనే కార్మికుడు కి కాలు విరగడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంలో సోప్ సింగ్ తో పాటు మరో కార్మికుడు ప్రాణాలతో బయటపడ్డారు. కనీస నిర్మాణ ప్రమాణాలు పాటించకుండా కేవలం తూతూ మంత్రంగా పనులు చేపట్టడం ద్వారా చిన్నపాటి గాలి రావడంతోనే తోరణం కూలిందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయా నిర్మాణ పనులు చేసేందుకు ఎలాంటి అనుమతులు తీసుకున్నారు తదితర అంశాలను పూర్తిస్థాయిలో విచారణ చేయాల్సి ఉంది. ఇటీవలే వారు మధ్యప్రదేశ్ నుంచి పొట్ట చేత పట్టుకొని వచ్చారని పనులు చేసుకుంటుండగా మృత్యువు వారి కుటుంబాలను కబళించిందని ప్రతి ఒక్కరూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు.

# రోగుల ప్రాణాలతో చెలగాటం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారుల దౌర్భాగ్యపు పనులతో పూర్తిగా అభాసుపాలు అయిన నేపథ్యంలో ఆయన తన భుజ స్కందాలపై వేసుకొని వారికి పూర్తిస్థాయిలో అభయం కల్పించారని దీంతో ఉన్నతాధికారులను సైతం తప్పు దోవ పట్టించేందుకు ఆయన దిగజారి వ్యవహరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి గౌరవం పూర్తిగా దిగజారి పోతున్న తమకేమి భయం లేదంటూ నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారని దీంతో రోగులు పడుతున్న ఇబ్బందులకు సంబంధించి కేవలం ఒక దినపత్రిక మాత్రమే కాకుండా ఇతర దినపత్రికలు కూడా రోజువారి కథనాలు ప్రచురిస్తున్న కనీసం వాటి గురించి ఎలాంటి చర్యలు తీసుకోకుండా దిగజారి వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### తిలా పాపం తల పిడికెడు

ఆసుపత్రి గోపి కేంద్రానికి సంబంధించి జరిగిన భారీ గోల్మాల్ వ్యవహారంలో ఎవరి వాటా వారికి అందడంతో అందరూ మేక వన్నె పులిలా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న కొందరు నీచపు వ్యక్తుల సహవాసంతో వారు ఎన్ని కథనాలు వచ్చిన తాము పట్టించుకోమని నిస్సిగ్గుగానే వ్యవహరిస్తామంటూ తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు కనీసం సౌకర్యాలను కల్పించేందుకు కూడా ముందుకు రాకపోవడంపై వారికి అందిన వాటా పూర్తిస్థాయలో అందడంతోనే వారు తమ లంచపు మత్తులో తూగుతున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారికి వత్తాసు పలికే అధికారిపై కూడా వివిధ రకాలుగా పలు దఫాలుగా ఆరోపణలు వచ్చిన వారు పట్టించుకోకుండా ఉండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## అర్హత ఉన్న ప్రతి రైతుకు
# వేరుశనగ విత్తనం అందించాలి
## - మండల వ్యవసాయాధికారిణి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** 2024 ఖరీఫ్ సంవత్సరమునకు గాను వ్యవసాయ శాఖ సిబ్బందికి శనివారం శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా అర్హత ఉన్న ప్రతి రైతుకు వేరుశనగ విత్తనము అందించాలని సిబ్బందికి తెలియచేయడం జరిగినది. వేరుశనగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం వారు 40% రాయితీతో వేరుశనగ విత్తనములు గ్రామాలలో రైతు భరోసా కేంద్రముల ద్వారా విత్తన పంపిణీ చేయడము జరుగుతుంది. కావున రైతులు కావలసిన వారు పట్ట దారు పాసు పుస్తకము, మొబైల్, ఆధార్ కార్డ్ తీసుకొని శనివారం నుండి రైతు భరోసా సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ చేస్కోని సొమ్ము చెల్లించిన వారికి 24 వ తేదీ నుండి విత్తనములు ఇవ్వడము జరుగుతుందని తెలియచేయడమైనది. వేరుశనగ విత్తనములు కదిరి-6, కదిరి లేపాక్షి, టిసి జియస్ రకములు సబ్సిడీ ద్వారా ఇవ్వడము జరుగుతుందన్నారు. ప్రభుత్వం వారు ఇచ్చిన ఈ సబ్సిడి వేరుశనగ విత్తన పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి తెలిపారు.

# గంగవరం గ్రామంలో డ్రైనేజీలను పరిశీలించిన ఎంపీడీవో సుబ్బరాజు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని గంగవరం గ్రామంలో శనివారం గ్రామ సచివాలయంను ఎంపీడీవో సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సచివాలయా వార్డ్ సచివాలయ శాఖ వారికి సంబంధించిన కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందితో మాట్లాడి అనంతరం ఎస్సీ కాలనీలోని డ్రైనేజ్ సిస్టమును పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగదీష్, సచివాల ఇంజనీర్ చరణ్ తేజ్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో
# సత్తా చాటిన చిన్నారి




### గోవాలో జరిగిన పోటీలలో కాంస్య పతకం సాధించిన అనంత చిన్నారి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గోవాలో జరుగుతున్న జాతీయ సయి స్కేటింగ్ పోటీలలో అనంతపురం పాతూరుకు చెందిన చిన్నారి హీనా ఫైజా కాంస్య పతకంతో మెరిసింది. గోవా వేదికగా జరుగుతున్న ఆరవ జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలలో ఐదు నుంచి ఏడు సంవత్సరాల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి కాంస్య పతకం ను సాధించింది. జిల్లా నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన చిన్నారిని ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారిణి గతంలోనూ జిల్లా నుంచి జిల్లా రాష్ట్ర సౌత్ జోన్ జాతీయ స్థాయి క్రీడా వేదికలలో అత్యంత ప్రతిభను చాటి పథకాల పంటను పండించింది. అత్యంత చిన్న వయస్సులోనే ఉత్తమ క్రీడాకారిణిగా ఎదిగింది.

## గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### బీసీ సంక్షేమ శాఖ డి.డి ఖుష్బు కొఠారి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమనరీ పరీక్షల్లో అర్హత సాధించిన బీసీ, ఎస్సీ,ఎస్టీలకు చెందిన అభ్యర్థుల నుంచి మెయిన్ పరీక్షల కోసం బీసీ స్కడీ కార్యాలయంలో ఉచిత శిక్షణకు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బు కొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులను ఈనెల 21వ తేదీలోగా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొత్తం 60 మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఈనెల నుంచి 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడంతో స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందచేయనున్నట్లు తెలిపారు. గ్రూప్ -2 ప్రిలిమనరీ పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ప్రిలిమనరీ పరీక్ష హాల్ టికెట్, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కులిస్టులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రము ( తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు ఉండాలని తెలిపారు. ఆధార్, బ్యాంకు పాసు పుస్తకం,2 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు జతపరిచి గ్రూప్ మెయిన్ అభ్యర్థులు ఈనెల 21 తేదీ లోపు బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందచేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 7799043773,9704204905కు సంప్రదించాలని ఆమె తెలిపారు.



## సబ్ జైల్‌ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రత్యేక ఉపకారాగారాన్ని శనివారం జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జైలు వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలేసి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పరిసరాలను పరిశీలించారు. జైలులోని వంటగదిలోని ఆహారాన్ని ఆయన పరిశీలించారు. స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ఖైదీల గదులను పరిశీలించారు. ఖైదీలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, బార్ అసోసియేషన్ ఇన్చార్జ్ అధ్యక్షుడు పిడి.రత్నం, న్యాయవాదులు గంగాధర్ కుమార్, ఎ.సూర్యనారాయణ, ఎవరప్పా షఫీ వుల్లా, టైపిస్ట్ సాదిక్ వలి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోతులూరి
# వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం

### అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి శనివారం బెలుగుప్ప గ్రామం నందు వెలసిన శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు స్వామివారి ఆరాధన మరియు రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం (రథోత్సవం) ఉదయం 8 గంటలకు స్వామి వారికి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, దేవనాండి పూజ, పంచగవ్య, ఆరాధన, రక్షాబంధనం, ఆచార్యాది, ఋత్వక్వరణం, నవగ్రహపూజ పురోహితులచే కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రధానకలశ స్థాపన నూతనంగా చేయించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి, గోవిందమ్మ అమ్మవారి, విగ్రహాలకు పంచగవ్య అభిషేకం, పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, నేత్రోన్మిలనం ,పూజా కార్యక్రమం నిర్వహించి, 10:30 నుండి రథం దగ్గర నూతన రథాంగా ప్రకరణ, హెూమము, రథబలి, పూర్ణహుతి కార్యక్రమాలు పూజలు నిర్వహించి మధ్యాహ్నం 12 గంటల నుండి నారాయణ సేవ (అన్నదాన )కార్యక్రమం చేపట్టారు మధ్యాహ్నం 3:02 నిమిషాలకు అశేష భక్త జనుల మధ్య ( మండలంలోని ఇతర గ్రామాల భక్తులు, ప్రక్క రాష్ట్రం కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో) మేళ తాళాలతో డ్రమ్స్ తో రథమునకు రకరకాల పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహాలను ఆ రథంలో ఉంచి శుభ ఏకాదశి గడియలు నందు రథం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ పీఠాధిపతులు శ్రీ ఈశ్వర స్వామి ఆధ్వర్యంలో స్వామి భక్తులతో నిర్వహించడం జరిగింది.

# కౌంటింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి

### జేఎన్టీయూలో కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి

### స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాట్లను చూసేందుకు అభ్యర్థుల కోసం జేఎన్టీయూలో ప్రత్యేకంగా గది ఏర్పాటు



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: సాధారణ ఎన్నికలు - 2024 లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని, ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో బందోబస్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, వెంటనే ట్రాఫిక్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద రెయిన్ ప్రూఫింగ్ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకొని కౌంటింగ్ కోసం సర్వం సిద్ధంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. **స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాట్లను చూసేందుకు అభ్యర్థుల కోసం జేఎన్టీయూలో ప్రత్యేకంగా గది ఏర్పాటు :** జేఎన్టీయూలోని స్ట్రాంగ్ రూముల వద్ద చేపట్టిన ఏర్పాట్లను చూసేందుకు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల కోసం జేఎన్టీయూలో ప్రత్యేకంగా గది ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జేఎన్టీయూలోని హంపి హాస్టల్ లో అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చేశామని, అందులో ప్రత్యేకంగా టీవీలను ఏర్పాటు చేయడం జరిగిందని, టీవీల ద్వారా స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపట్టిన ఏర్పాట్లను అభ్యర్థులు చూడవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వారి అనుమతి తీసుకొని జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపట్టిన ఏర్పాట్లను ప్రత్యేక రూమ్ లో అభ్యర్థులు చూడవచ్చని తెలిపారు. ప్రత్యేక గదిలో అభ్యర్థుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నోడల్ అధికారులు ఓబుల్ రెడ్డి, అప్పాజీ, డీఎస్పీలు ప్రతాప్, మునిరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనంతపూర్ ప్రీమియర్ లీగ్

### ప్లే ఆఫ్ కు చేరిన యునైటెడ్ ఛాంపియన్స్ అనంత రైసింగ్ స్టార్స్ జట్లు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంత క్రీడా గ్రామం వేదికగా జరుగుతున్న అనంతపూర్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా యునైటెడ్ ఛాంపియన్స్, అనంత రైసింగ్ స్టార్స్ జట్లు ప్లే ఆఫ్ కు చేరాయి. ఉదయం యునైటెడ్ చాంపియన్స్ క్రికెట్ క్లబ్ వర్సెస్ ఫ్యామిలీ క్లబ్ మధ్య జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచిన యునైటెడ్ ఛాంపియన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. అర్జున్ టెండూల్కర్ 85, మణిదీప్ 25, రాజు కుల్లాయప్ప 25 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఫ్యామిలీ క్లబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 118 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు కోల్పోయింది. భార్గవ్ రాజు 22, మల్లికార్జున 22, షోయబుఖ్కాన్ 21 పరుగులు మాత్రమే చేయగలిగారు. దీంతో యునైటెడ్ ఛాంపియన్ జట్టు 56 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**దినేష్ గ్రానిటీస్ వర్సెస్ అనంత రైజింగ్ స్టార్స్..**

మధ్యాహ్నం దినేష్ గ్రానిటీస్ వర్సెస్ అనంత రైసింగ్ స్టార్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచిన దినేష్ గ్రానిటీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. వెంకట లోకేష్ 41 జయంత్ కృష్ణ 18 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు ఒదిగిన అనంత రైసింగ్ స్టార్స్ జట్టు 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసి విజయం సాధించింది. తేజ రెడ్డి 63, నీలేంద్ర 37 పరుగులు చేసి రాణించారు. నేడు ఇండియన్ సిక్సర్స్ వర్సెస్ అనంతరైజింగ్ స్టార్, యునైటెడ్ చాంపియన్స్ వర్సెస్ ఫ్యామిలీ క్లబ్ జట్ల మధ్య మ్యాచులు జరుగుతాయని ఏడిసిఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.

## ఘనంగా వాసవి జయంతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి.పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం వాసవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతఃకాల అభిషేకాలు, పూజలు, అర్చనలు చేపట్టారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. వాసవి మాతృమండలి సభ్యులు అమ్మవారి కలశాలతో ఊరేగింపులో పాల్గొనడం ఆకర్షణీయంగా నిలిచింది. భక్తులకు అన్నదానం కార్యక్రమం అనంతరం తీర్థ, ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బీవీ కత్నమయ్య, అధ్యక్షులు ఉపేంద్ర, సాయిప్రకాష్, విశ్వనాథ్, నారాయణమూర్తి, శివరంగయ్య, నల్లయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



### శ్రీవారి దర్శనానికి అశేషంగా

## తరలి వచ్చిన భక్తులు

**కదిరి, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దర్శనానికి అశే షంగా తరలివ చ్చారు. స్వామివారి ఆలయం భక్తులతో క్రిక్కిరిసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులతో పాటు కర్ణాటక నుంచి అత్యధికంగా భక్తులు తరలివచ్చి స్వా మివా రిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. భక్తులు అధి కంగా తరలి రావడం తో భక్తులతో నిండిపో యాయి. స్వామి వారి ఇలవేల్పులు తలనీ లాలు సమర్పించి మొక్కలు తీర్చుకు న్నారు. విశేషంగా వచ్చిన భక్తులకు నిత్యా దన్నదాన సత్రం నందు భోజన వసతిని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

## గిరిప్రదక్షిణకు కదిరి నుండి ప్రత్యేక బస్సులు

**కదిరి, మేజర్ న్యూస్ :**




అరుణాచలం పుణ్యక్షేత్రం నందు ఈనెల 23న పౌర్ణమి సందర్భముగా గిరి ప్రదక్షిణ కై కదిరి పట్టణ, పరిసర ప్రాంతా ల భక్తాదుల కోరిక 22 న బుధవారం ఉద యం 9.00 గంటలకు కదిరి బస్టాండు నుండి ప్రత్యేక బస్సులు నడ పబడునని కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. ఈ బస్సు లు కాణిపాకం, కంచి, స్వర్ణ దేవాలయం లను కూడ భక్తాదులకు చూపించబడును. ఎక్స్-ప్రెస్ బస్సులలో పెద్దలకు రూ.10 50.00 లను,సూపర్ లగ్జరీ లో రూ.13 00.00 చార్జిగా వసూ లు చేయబడును. ఆన్ లైన్ నెంబరు: 90525 37054 ద్వారా కూడ టిక్కెట్టును ఫోన్ పే తో కూడా బుక్ చేసుకోవ చ్చునని డిపో మేనేజ రు మైనోద్దీన్ తెలి పారు. కావున భక్తాదు లు ఈ సదుపాయం ను ఉపయోగించు కోవాలని అసిస్టెంట్ మేనేజరు హరిత, హరిమోహన్ లు కోరారు.

## వేరుశనగకాయలను పరిశీలించిన ఏఓ శ్రీహరి నాయక్

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ విత్తన వేరుశనగ కాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలోని 14 రైతు భరో సా కేంద్రాల్లో రైతులకు విత్తన వేరుశనగ కాయ ల కొరకు వారి పరిధి లోని రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆధార్ కార్డు, పట్టా దారు పాస్ పుస్తకం, మొబైల్ తీసుకుని వెళ్లాలన్నారు. ఇప్పటికీ మండలంలో దాదాపు 300 క్వింటాళ్లు రైతు భరోసా కేంద్రాల్లో నిల్వ ఉన్నాయని, 30 కేజీల ఒక బ్యాగు ధర రూ. 1710లు, రెండు బ్యా గుల ధర రూ.3420 మూడు బ్యాగుల ధర రూ. 5130 రూపా యలు చెల్లించాల న్నారు. రైతు యొక్క భూ విస్తీర్ణాన్ని బట్టి 40 శాతం సబ్సిడీ తో అర్ధఎకరా వున్న రైతు లకు ఒక బ్యాగు,ఒక ఎకరా ఉన్న రైతులకు రెండు బ్యాగులు ఎకరం పైన ఉన్న రైతు లకు మూడు బ్యాగు లు అందించడం జరు గుతుందన్నారు. వేరుశనగ పంట సాగు చేసే ప్రతి రైతు అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవా లని రైతులను కోరారు.



### స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద

## అంతా కట్టుదిట్టం..

మొదటి పేజీ తరువాయి




జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రతా విషయంలో ఈవిఎంలు, వివిప్యాట్ ల సురక్షిత తదితర అంశాలపై జిల్లా ఎస్పీతో కలిసి కార్యాచరణ రూపొందించామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన 6 అసెంబ్లీ, హిందూపురం పార్లమెంటు నియోజవర్గాలకు సంబంధించి పోలింగ్ అయిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరిగిందన్నారు. బిట్ కళాశాలలో మడకశిర నియోజకవర్గ సంబంధించిన, కదిరి నియోజకవర్గానికి సంబంధించిన, పెనుగొండ నియోజకవర్గం సంబంధించిన, హిందూపురం అసెంబ్లీ నియోజకవ ర్గాలకు సంబంధించిన, హిందూపురం పార్లమెంట్ స్థానానికి సంబంధించినఈవిఎం, వివిప్యాట్ లు కళాశాలలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. అలాగే లేపాక్షి పట్టణ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించి, ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి, హిందూపురం పార్లమెంటుకు సంబంధించినఈవిఎం, వివిప్యాట్ లు భద్రపరచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాధవరెడ్డి , బిట్ కళాశాలలో / డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూము వద్ద విధి నిర్వహణలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ లో వద్ద అప్రమత్తపుతో విధులు నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంతాలలో మూడు అంచెల భద్రత ను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు, స్ట్రాంగ్ రూమ్ చుట్టు పక్కల 144 సెక్షన్ అమలులో ఉన్నదని ప్రజలు ఎవరు సదరు కాలేజీ చుట్టుపక్కల సంచరించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి నియోజకవర్గం ఆర్వో భాగ్య రేఖ, ధర్మ వరం నియోజకవర్గ ఆర్వో వెంకట శివ సాయి రెడ్డి, మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి గౌరీ శంకర్, ఆయా నియోజకవర్గాల ఎన్నికల సహాయ అధికారులు, డీఎస్పీలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ టాపర్ గా అనంత సీడ్స్ కళాశాల యువకుడు దబ్బర నితిన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ ఈ సంవత్సరం జనవరిలో నిర్వహించిన పారామెడికల్ కోర్సులోని డిప్లమో ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ లో అనంత యువకుడు దబ్బర నితిన్ చౌదరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్ గా నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డి ఎం ఎల్ టి కోర్సులో 23 మంది డిస్టెంక్షన్లో పాస్ అయ్యారు.అందులో 9 మంది అనంతనగరంలోని సీడ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కి చెందిన విద్యార్థులు ఉండడం మా కళాశాలకు గర్వకారణం అని సీడ్స్ కళాశాల కరస్పాండెంట్ ప్రత్తిపాటి రంగనా యకులు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పారామెడికల్ చరిత్రలోనే 84.16% ఉత్తీర్ణత తో ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థిగా మా కళాశాల నితిన్ ఖ్యాతి ని పొందడం మా కళాశాలకు గర్వకారణం అని తెలిపారు.2024 సంవత్సరం లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్ గా దబ్బర నితిన్ నిలవడం చాలామందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. స్టేట్ టాపర్ నితిన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కువ మార్కుల సంపాదించడా నికి మా కళాశాల ఉపాధ్యాయులు, మా కరెస్పాండెంట్ రంగనాయ కులు సార్, మా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహమే కారణమని తెలిపారు. కార్యక్రమంలో సీడ్స్ కళాశాల కరస్పాండెంట్ రంగనాయకులు, డైరెక్టర్ కార్తీక్, అధ్యాపకులు డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, భరత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మండల పరిధి లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం నుం డి ప్రతేక అలంక రణ, అభిషేకాలు, గణపతి పూజ, కలశాలు పూజ, నవ గ్రహాలు పూజ, కుంకుమ అర్చనలు. చండీ హెూమం తో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అమ్మ వారి ప్రతిమ పుర వీధుల్లో గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిం చారు. భక్తి శ్రద్ధలతో ప్రజలు ఇంటింటా టెంకాయలు సమ ర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆర్య వైశ్యులు మండల సంఘం, యువజన మహిళా సంఘం సభ్యులు పడుచూరి రామనాథం, పడు చూరి నగేష్, సత్యమయ్య, బాగ్యమ్మ, రామలిం గయ్య దంపతులు, మురలిధర్, శేషాంజి నీయూలు, రామయ్య, లక్ష్మన్న దంప తులు, పేరకం సుకుమార్, లక్ష్మి రేఖ, బాలాజీ మానస, ప్రకాష్ రాజ్, గీత వర్షిణి, బిందు, చైతన్య, రోహిత్, తన్విష్ తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కప ట్నం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. వేకువ జామునే అమ్మవారికి పంచామృతములతో అభిషేకములు చేసి వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని, ఆలయాన్ని అలంకారం చేసి శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలందరూ లక్ష మల్లెలతో అమ్మవారికి ప్రత్యేక అర్చన చేసి, పిండి దీపాలతో అమ్మవారికి హారతులు చేసి, ప్రతి ఇంటి నుండి అమ్మవారికి వడిబియ్యం సమర్పించి ఘనంగా వేడుకను నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి. సాయం సంధ్యా సమయంలో పురవీధులలో అమ్మవారిని పుష్ప పల్లకిపై ఊరేగింపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్య వైశ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ప్రాకారోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం అత్యంత వైభవంగా భాజా భజంత్రీల నడు మ వేడుకగా నిర్వహిం చారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆల య ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహా స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహా స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. ఉత్సవమూర్తులకు విశేష పూజలు జరిపి మేళ తాళాలు మంగళ వాయిద్యాలలో సతీసమేత శ్రీ వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదుపరి నరసింహా స్వామి వారికి లోకారోత్సవం నిర్వహించారు. తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**- ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంస్థలు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కెపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శనివారం వాసవి మాత జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా ఆర్యవైశ్య సంఘం, దేవస్థానం కమిటీ, వాసవి మహిళా మండలి కమిటీ, తదితర అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున ఐదున్నర గంటల నుండి ప్రత్యేక పూజలను అర్చకులు నారాయణమూర్తి, చంద్రశేఖర్ శర్మ, శిష్య బృందం జయసింహ, విశ్వనాథ్, పవన్ కుమార్, సుదేంద్ర వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు. తొలుత ప్రధాన కలశములతో పాండురంగ స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్య దివ్య నాథములతో ఊరేగింపు నిర్వహించారు. తదుపరి గణపతి పూజ,నవగ్రహ ఆరాధన ,కలసస్థాపన, 21 కలశములకు పంచామృతాభిషేకం అర్చకులు నిర్వహించారు. వాసవి మహిళలతో ఉత్సవ విగ్రహములకు పాలాభిషేకము నిర్వహించారు. అనంతరం వాసవి, గణపతి,నవగ్రహ, లక్ష్మీ హోమాలు వేదమంత్రాలు, సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు నిర్వహించారు. తదుపరి దాదాపు 500 మంది మహిళలచే సామూహికంగా కుంకుమార్చన గావిస్తూ, వాసవి మండలి వారిచే వాసవి పాటల ఆలాపన అందరిని ఆకట్టుకుంది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి సాయంత్రం ఆర్యవైశ్య కళ్యాణ మండపం (కొత్త సత్రం) నందు ఉయ్యాల ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్ కు పట్టు చీరను సుకన్య సిల్క్స్ వారు అందజేశారు. అదేవిధంగా ఆలయానికి వివిధ రకాలుగా విరాళాలను అందిస్తూ, ఆలయ అభివృద్ధికి తోడ్పడిన దాతలు అందరికీ ఘనంగా సత్కరించారు. ఉయ్యాల వస్త్రావ పూజకు శాశ్వత ఉభయ సేవాకర్తలుగా వాసవి మహిళా మండలి వారు నిర్వహించారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా నృత్య ప్రదర్శనలు, చిన్నారులచే నిర్వహించిన వైనం అందరిని ముగ్ధుల్ని చేసింది. అదేవిధంగా మహాబలేశ్వర్ చారిటీస్-కీర్తిశేషులు ఎక్స్ ఎమ్మెల్యే కుప్పా సుబ్బరత్నమ్మ ఆర్యవైశ్య సంఘం వారికి హిందూ స్మశాన వాటికకు ఐదు లక్షల రూపాయలు విలువగల రెండు సిల్వర్ టబ్బులను విరాళంగా అందజేసిన సందర్భంలో కొడమల సుబ్రహ్మణ్యం, కొడమల రూప రాగినికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ జయంతి సందర్భంగా మంచినీటి సేవాకర్త ఎల్లంపల్లి సుదర్శన గుప్తాను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ఈ జయంతి కార్యక్రమానికి రూ.500ల నుండి రూ.5,116లు, వివిధ రూపేనా వస్తువులు, నిత్యావసర సరుకులను కూడా అందించిన అందరికీ, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థల వారికి పేరుపేరునా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, కార్యదర్శి కాకుమాని విద్యాసాగర్, కోశాధికారి ఓవి. ప్రసాద్, ఆలయ చైర్మన్ తబ్బల తిమ్మయ్య శెట్టి పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు రూపా రాగి ని, కార్యదర్శి కళ్యాణి, కోశాధికారి మంజు సంయుక్త, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ కమిటీ, అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల కోసం
# పేర్లను నమోదు చేసుకోవాలి...

**-మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**



**రామగిరి మేజర్ న్యూస్:** ఖరీఫ్లో వేరుశనగ పంటను సాగు చేసే రైతులు వేరుశెనగ విత్తన కాయల కోసం ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 40 శాతం ప్రభుత్వ రాయితీ పోను రైతులు కే- 6 రకమునకు ఒక 30 కిలోల బస్తాకు రూపాయలు 1710 , 2 బస్తాలకు 3420 రూపాయలు మరియు మూడు బస్తాలకు 5130రూపాయలు చెల్లించి విత్తన కాయలను పొందవచ్చని తెలిపారు .అలాగే రైతులు రిజిస్ట్రేషన్ కొరకు తమ ఆధార్ కార్డు పట్టాదారు పాసుపుస్తకం మరియు సెల్ నెంబర్తో రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా 16వ ఆరాధన మహోత్సవాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని ఇందిరా నగర్ లో గల శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 16వ ఆరాధన మహోత్సవ వేడుకలు ఘనంగా ఆలయ కమిటీ వారు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 17వ తేదీ రాత్రి నుండి 18 వ తేదీ తెల్లవారుజాము వరకు తల్లిమడగల ఈరన్న స్వామి భజన బృందం ద్వారా భజన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి శనివారం ఉదయం గణపతి పూజ పుణ్యాహవచనం రుత్విక్ వరణములు, కంకణ ధారణ కలశస్థాపన పూర్వక గోపూజ నవగ్రహాల ఆరాధన, మూల విరాట్ విగ్రహానికి పంచామృతాభిషేకం రుద్రాభిషేకం, గణపతి, పార్వతీ పరమేశ్వరుల, సుబ్రహ్మణ్యేశ్వరుల, ఆదిత్యాది నవగ్రహ సుదర్శన, లక్ష్మీనారాయణ స్వామి హోమములను అర్చకులు సురేంద్రనాథ్ శర్మ, మహేందర్ శర్మ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి 2000 మంది భక్తాదులు విచ్చేయడం జరిగిందని కమిటీ వారు తెలిపారు. ఈ వేడుకలు బ్రహ్మశ్రీ సురేంద్రనాథ శర్మ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తాదులకు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శీలా కృష్ణమూర్తి, కార్యదర్శి చింత వెంకట దాసు, డైరెక్టర్లు శ్రీరాములు, బంగారు రాజు, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన 430వ ఆరాధన ఉత్సవాలు

**- ఆలయ కమిటీ అధ్యక్షుడు చారు గుండ్ల ఓబులేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కదిరి గేటు వద్ద గల సంజయ్ నగర్ లో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాన గ్రహీత 431 ఆరాధనోత్సవ వేడుకలు దేవస్థానం పునర్నిర్మాణ 11వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ అధ్యక్షులు చారు గుండ్ల ఓబులేసు, కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు అన్నం లక్ష్మీనారాయణ, సహకార దర్శి గుండా నారాయణస్వామి, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అర్చకులు వీర రాఘవన్ పని కుమార్ శర్మ లు మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలతో పాటు గణపతి పూజ, వీరబ్రహ్మేంద్రస్వామి సమేత గోవింద మాంబ అభిషేకం, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు. తదుపరి దేవాలయాన్ని చక్కటి విద్యుత్ దీపాలతో, మామిడి ఆకులతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. తదుపరి మూలవిరాట్ విగ్రహాలను పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని మేళ, తాళాల నడుమ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి దాదాపు 1000 మంది భక్తాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సూర్యనారాయణ, సభ్యులు గంగాధర్, హరి, ఉమామహేశ్వరి, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# మా సమస్యలను పరిష్కరించండి

**- ఈఓకు అర్జీ అందజేసిన 3, 4వ వార్డు ప్రజలు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం చెరువు రోడ్డు, శ్రీ సత్యసాయి జిల్లా లో దాదాపు ఎన్నో సంవత్సరాలుగా గోరంట్ల లో మెడికల్ చెత్త, చికెన్ షాపుల్లో ఉన్న వేస్ట్, ఇండ్ల నుంచి సేకరించిన చెత్త, గోరంట్ల మొత్తం షాపుల నుండి సేకరించిన చెత్త రావికుంట చెరువులో డంపింగ్ చేస్తున్నారు. డంపింగ్ చేయడమే కాకుండా ఆ చెత్తంతా కాల్చటం వల్ల వీధుల్లో దట్టమైన పొగ కమ్ముకుంటావుంది. మెడికల్ చెత్త కూడా కాల్చడం వల్ల అందులో ఉన్న మందులు కాలి వచ్చే పొగ ఇండ్లలో చేరడం వల్ల ముసలి వాళ్ళు స్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా వేరే ఏ విధమైన వ్యాధి సోకిన కూడా పట్టించుకునే నాధుడే లేడు ఈ విధంగా వ్యాధిన పడే చాలామంది అనారోగ్యపాలైయ్యారు. ఈ డంపింగ్ యార్డ్ కు ఎదురుగా గవర్నమెంట్ ఉర్దూ హైస్కూల్, ప్రైమరీ స్కూల్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, గోరంట్ల పెద్ద జామియా మసీదు, కూరగాయల సంత కూడా ఉంది. ఈ సమస్య గురించి 3వ మరియు 4వ వార్డు ప్రజలు సంతకాలు సేకరించి గోరంట్ల ఎంపిడిఓ మరియు గోరంట్ల గ్రామ పంచాయతీ ఇఓ దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని లిఖిత పూర్వకంగా అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖబ్రస్తాన్ సదర్ సైపుల్లా, జామియా మసీదు సాని ముతవల్లి బాబా వలి, సుబహాన్, నిసార్, సమీవుల్లా, షఫీ, ఖయ్యుం, ముఖ్తియార్, ముస్తఫా, అజ్మతుల్లా, రియాజ్, అర్ఫాజ్ పాల్గొన్నారు.

## రొద్దంలో దంచి కొట్టిన వర్షం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం పట్టణంలో శుక్రవారం, శనివారం రెండు రోజులుగా సాయంకాలం నాలుగు గంటల సమయంలో వర్షం దంచి కొట్టింది. శనివారం వారపు సంతకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తడిసి ముద్దయ్యారు. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఊరట లభించింది. వర్షపు నీరు పొలాలలో పొంగి పొర్లడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 144 సెక్షన్ అమలులో ఉంటుంది

**- ఆర్డీవో, రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో 144 సెక్షన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాల వరకు అమలులో ఉంటుందని ఆర్డిఓ, రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా ఉండరాదని, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, రెచ్చగొట్టే విధంగా ఎటువంటి వాట్సప్లో ఉండరాదని, అలా ఉన్న యెడల ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయబడునని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు పై విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## ప్రతి వాహనానికి రికార్డులు తప్పనిసరి

**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వాహనానికి తగ్గ రికార్డులు తప్పనిసరిగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో అనేక వాహనాలను తనిఖీ చేశారు. ఈ మేరకు వాహనానికి సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, రెన్యువల్, వాహన కండిషన్, పొల్యూషన్ రికార్డులు విధిగా తనిఖీ చేశారు. రికార్డులు సరిగా లేని ఐదు వాహనాలకు 30 వేల రూపాయలు జరిమానా విధించినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరైనా రికార్డులు డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. అతివేగం అమిత ప్రమాదమని, వేగంతో పోయే వాహనాలు, ఇతర వాహనాలలో ఉండు వారిని, బాటసారులను ఢీకొనడంతో ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుందని తెలిపారు. తప్పనిసరిగా వాహన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు.



## వేరుశనగ విత్తన పంపిణీ కోసం
## రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు మొదలు

**- మండల వ్యవసాయ అధికారి ముస్తఫా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ 2024 సంబంధించి వేరుశెనగ విత్తన పంపిణీ కోసం రిజిస్ట్రేషన్ కార్యక్రమమును రైతు భరోసా కేంద్రాలలో ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు కావలసిన రైతులు తమ రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా తెలిపారు. వేరుశెనగ క్వింటాల్ పూర్తి ధర రూ.9,500ల సబ్సిడీ రూ.3,800లు పోను రూ.5,700లు చెల్లించాలని తెలిపారు. సబ్సిడీ పోను ఒక బ్యాగు రూ.1,710 చెల్లించాలని తెలిపారు. అర్ధ ఎకరాలోపు విస్తీర్ణం కల రైతులకు ఒక బ్యాగు, అర్ధ ఎకరా నుండి ఒక ఎకరా లోపు గల రైతులకు రెండు బ్యాగులు, ఒక ఎకరా పైన విస్తీర్ణం గల రైతులకు మూడు బ్యాగులు వేరుశెనగ విత్తనాలను సరఫరా చేయబడుతుందని తెలిపారు. కావున ధర్మవరం డివిజన్ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## సీబీఎస్ఈ బోధన అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లాలోని 49 పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధన అంశాలపై ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని జగరాజు పల్లి లో గల ఆదర్శ పాఠశాల యందు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరగగా 113 మంది ఉపాధ్యాయులు శిక్షణకు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు రాఘవరెడ్డి, సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి, స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ ఇస్మాయిల్, ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి, సీబీఎస్ఈ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ బాబు పాల్గొన్నారు. సత్యసాయి జిల్లాలోని 49 సీబీఎస్ఈ పాఠశాలల్లో సైన్సు మరియు గణితం బోధించే ఉపాధ్యాయులకు బోధన అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ రమేష్ బాబు పేర్కొన్నారు. శిక్షణలో ఉపాధ్యాయులకు ఎస్ఆర్పి, డిఆర్పీలు 6 మంది రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారని, సీబీఎస్ఈ పాఠ్యాంశాలను బోధించడం, మూల్యాంకనం తదితర నైపుణ్యాలకు సంబంధించిన అంశాలపై నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంగ్లీష్, బయాలజీ సోషల్ కు సంబంధించిన ఉపాధ్యాయులకు ఈనెల 20, 21 తేదీలలో ఆదర్శ పాఠశాల యందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కోనేరు వద్ద వెలసిన దివ్యజ్ఞాన స్వరూపులు, భూత, భవిష్యత్తు, వర్తమాన, సంబోధకులు , కాల జ్ఞాన ప్రవచకులు శ్రీ పోతులూరి వీరబ్ర హ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉద యం గణపతి పూజ, పుణ్యహవాచన, కంకణ ధారణ, మండలార్చనలు, శాస్త్ర నామార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగానే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

### రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున

అగళి మేజర్ న్యూస్ : సమాజం లో బాలురు తో సమానంగా బాలికలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని ఆర్డిటి ఆర్ డి మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ఆర్డిటి ఆడిటోరియంలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ బాలురు బాలికలు అనే తారతమ్యం లేకుండా తల్లిదండ్రులు బాలికలను ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలను ప్రోత్సహించడానికి ప్రభుత్వంతోపాటు ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఓ ఆర్ డి పద్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలురుతో పాటు బాలికలను సమాన స్థాయిలో ప్రోత్సహిస్తే పేదరికం రూపుమాపొచ్చు అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఆర్డిటి సంస్థ ప్రత్యేక కృషి చేస్తుందని ఎటి ఎల్ ఓబులేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత చదువులు అభ్యసించే బాలికలతోపాటు తల్లిదండ్రులు ఆర్డిటి సిబ్బంది హనుమంత రాయుడు వెంకటేషులు శివ ప్రసాద్ చలపతి తదితరులు పాల్గొన్నారు.



## కబళించిన రోడ్డు ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి

వేడుకలకు సంబంధించి నూతన వస్త్రాలను కొనుగోలు చేసేందుకు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా హైదరాబాద్కు వెళ్లారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలో తమ వివాహానికి సంబంధించిన షాపింగ్ ను పూర్తి చేసుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాదు నుంచి బయలుదేరారు. రెండు కార్లలో కుటుంబ సభ్యులు వెళ్ళగా భారీ వర్షం కారణంగా ఒక కారులో ప్రయాణిస్తున్న వారు కర్నూలు వద్దే ఆగిపోయారు. దీంతో మరో కారులో వారు అనంతపురం కు ప్రయాణం అయ్యారు. గుత్తి సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై కారు డ్రైవర్ గౌస్ ఒక్కసారిగా డివైడర్ను దాటి రాంగ్ రూట్ లోకి వచ్చాడు. నిద్రమత్తులోనే ఈ ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్ లోకి కారు రావడంతో ఒక్కసారిగా ఎదురుగా వచ్చిన లారీ వేగంగా వచ్చే ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న అలీ సాహెబ్ (58), ఫిరోజ్ బాషా (28), అయాన్ (06), ఆహిల్ (10), లు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన రిహానా (48), జాహిదాలను తొలుత గుత్తి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతో రిహానా మృతి చెందింది. జాహిద పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను మెరుగైన వైద్య చికిత్సల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. ఒకే కారులో ప్రయాణిస్తున్న ఏడు



మందిలో ఆరు మంది మృత్యువాత పడ్డారు. కారు నడుపుతున్న గౌస్ ప్రాణాలతో బయటపడ్డాడు. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. జాహిద భర్త గత నాలుగు నెలల క్రితం మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె తమ ఇద్దరు కుమారులతో కలిసి మెట్టినింటిలోనే ఉంటూ జీవనం సాగిస్తోందని అన్నారు. అయితే ఈ ప్రమాదంలో వారి కుటుంబం మొత్తం మృత్యువాత పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులు బంధువుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం కన్నీటి పర్యంతం అయింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను గుత్తి అనంతపురం ఆసుపత్రులకు తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 70 శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ అందించాలి : సోమల ప్రకాష్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేసి రైతులకు ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ పం పిణీ చేపట్టాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయు డు డిమాండ్ చేశారు. ప్రస్తుతం సబ్సిడీ ధరపై సరఫరా చేస్తున్న విత్త న వేరుశనగ కాయల ధరకు, ప్రైవేట్ మార్కె ట్లో లభించే విత్తన వేరుశనగ ధరకు పెద్ద వ్యత్యాసం లేదన్నారు. 40 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన రమారమి అదే ధరలకు మార్కె ట్లో వేరుసెనగ కాయ లు రైతులకు అవస రమైన స్థాయిలో లభి స్తున్నాయన్నారు. వేరు శనగ సాగు గిట్టుబాటు కాకపోవడంతో ప్రతి ఏటా సాగు విస్తీర్ణం తగ్గిపోతుందన్నారు. గతంలో సుమారు తొ మ్మిది లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సీజన్లో వేరుశ నగ సాగు కాగా ప్రస్తు తం నాలుగు లక్షల హెక్టార్లు మాత్రమే సాగు అవుతోంద న్నారు. సాగు వ్యయం పెరగడం గిట్టుబాటు ధర లభించకపో వ డంతో రైతులు ప్రతి ఏటా సాగు ద్వారా అప్పుల ఊబిలో కూరుకు పోయా రన్నారు. రాయలసీమ రైతులకు జీవనాధా రమైన వేరుశనగ సాగు విస్తీర్ణం పెరగడానికి, రైతులకు వ్యాయా భారం తగ్గించడానికి తక్షణమే ప్రభుత్వం 70శాతం సబ్సిడీపై విత్తన వేరుసెనగ కాయలు పంపిణీ చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు గతంలో ప్రభుత్వం ప్రకటించిన పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ తక్షణమే అందించాలని కోరారు.

## భూ..ఫట్

▸▸ మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా విడపనకల్ మండల పరిధిలోని వేల్పుమడుగు గ్రామం సర్వేనెంబర్ 556 ఏ1 లో 8.34 ఎకరాల భూమి ఉంది. ఇందులో 34 సెంట్ల భూమిని గ్రామ సచివాలయం వారు తీసుకోగా.. మిగిలిన 8 ఎకరాల భూమిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా భూలక్ష్మి వెంచర్ వారు ప్లాట్లు వేసి యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. పైగా బహిరంగంగా పాంప్లెట్లు ముద్రించి మూడు సెంట్ల చొప్పున ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఏమాత్రం నియమ నిబంధనలు పాటించకుండా ల్యాండ్ కన్వర్షన్ సర్టిఫికెట్ లేకుండా డ్రైనేజీ రోడ్డు బడి గుడి పార్కుల కు సరిపడ స్థలాన్ని ఇవ్వకుండా విక్రయాలు సాగిస్తున్నారు. పంచాయతీ ఆదాయానికి బహిరంగంగా గండి కొడుతున్న పంచాయతీ రెవెన్యూ అధికారులు చూస్తూ ఉండిపోయారు.

అన్నీ తెలిసిన ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా అనంతపురం బళ్లారి జాతీయ రహదారికి సమీపంలో భూలక్ష్మి వెంచర్ తో పాటు పలు వెంచర్లు అక్రమంగా వెలుస్తున్నా అధికారు లు చేష్టలుడిగి చూస్తున్నారు. నియమ నిబంధనలు పాటించకుండా వెంచర్ల యజమానులు ఆశ చూపుతున్న బహుమతులకు, అమ్యామ్యాలకు అధికారులు లొంగిపోయి కరపత్రాలు పంచుతూ ప్లాట్లను విక్రయిస్తున్న చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు అక్రమ వెంచర్లపై కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తాగునీరు, వైద్యంపై దృష్టి సారించండి

### ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలో వివిధ గ్రామాలలో ప్రజలకు అత్యవసరమైన తాగునీరు, వైద్యం పై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి సంబంధిత అధికా రులకు ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో మండల సర్వసభ సమా వేశం ఎన్నికల కోడ్ సందర్భంగా కేవలం అత్యవసర సేవలైన ఆర్డబ్ల్యూఎస్, వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి సంబంధిత అధి కారులతో మాట్లా డుతూ వేసవి సంద ర్భంగా మండలంలోని వి తాగునీటి సమస్య నెలకొన్న గ్రామాల్లో తక్షణమే త్రాగునీటి సమస్య పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు ఎంపీపీ ఆదేశించారు. అలాగే ఇటీవల గ్రామాలలో డెంగ్యూ, తదితర రోగాలతో బాధపడు తున్న వారికి తక్షణమే వైద్య పరీక్షలు నిర్వ హించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఎంపీ పీ గజ్జలప్రసాద్ రెడ్డి ఆదేశించారు. అలాగే ఖరీఫ్ సీజన్ సంద ర్భంగా ప్రతి రైతుకు సకాలంలో వేరుశనగా కాయలు అందిం చాలని వ్యవసాయ అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్ర మంలో సింగల్ విండో అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, బొట్టు స్వామి, సర్పం చులు ఆదినారాయణ, శంకర, మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు నాగ రాజు, శ్రీరాములు, పెద్ద పయ్య, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి జయంతి వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులకు అన్నదానం.



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని శాంతినగర్ ప్రక్కన వున్న త్యాగ రాజ నగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప ఆధ్వర్యంలో కీర్తిశేషులు నాగశేషుడు జ్ఞాపకార్థం వై.కుళ్లాయమ్మ సౌజన్యంతో కొనసాగుతున్న 26 వ ఉచిత వేసవి బడి విద్యార్థులకు శ్రీ వాసవి జయంతి వేడుకల శుభ సందర్భంగా దాతలు హిందూపురం వాస్తవ్యులు మాకం వరలక్ష్మి గోవిందరాజుల కుటుంబ సభ్యులు బెంగళూరులో వున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు మాకం ప్రవీణ్ ప్రియాంక ,మాకం స్వర్ణకుమారి చైతన్యకుమార్ లు శనివారం అన్నదానం చేశారు. అంతే కాకుండా మిఠాయిలు,అరటి పళ్ళు పంపిణీ చేశారు..ఉచిత వేసవి బడి నిర్వాహకులు కె.సాయికళ – కె.మాళప్ప దంపతులు మాట్లాడుతూ 26 యేళ్ళుగా వేసవి సెలవుల్లో పేద పిల్లలకు ఉచిత వేసవి బడులు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఆటపాటలతో చల్లని చెట్ల నీడలో జూన్ ఒకటి వరకు వేసవి బడిలో విద్యార్థులకు క్రమ శిక్షణతో విద్య కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ స్వర్ణకుమారి తన ఫోన్ సందేశంలో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యకు మించిన సంపద లేదని విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. శ్రీ వాసవి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారి,మమత, సిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాయగూరల ధరలు.. పై..పైకి..

**-సామాన్యునికి అందనంత ఎత్తులో ధరలు**
**-పది రోజుల వ్యవధిలోని భారీగా పెరుగుదల**
**-ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి**
**-ఘాటెక్కిన మిర్చి ధర కిలో రూ.100**
**-బీన్స్ రూ.200 పైగా ధర**
**-డిమాండుకు తగ్గ సరఫరా లేదు .... వ్యాపారులు**



**ధర్మవరం మేజర్ న్యూస్..** జిల్లాలో కాయగూరల ధరలకు రెక్కలు వచ్చాయి. సామాన్యునికి అందనంత ఎత్తులో ధరలు పెరిగి చుక్కలు చూపిస్తున్నాయి. పేద మధ్య తరగతి కుటుంబాలకు కాయగూరలు కొనాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ అధిక ధరలు మరో నెలపాటు ఉండే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు పేర్కొంటూ ఉండడంతో మరింత ఆందోళన చెందే పరిస్థితి పేద కుటుంబాల్లో నెలకొంది. ఉమ్మడి అనంత జిల్లాలో ఎండల అధికంగా ఉండడంతో కాయగూరల సాగు పూర్తిగా తగ్గిపోయింది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడంతో అధిక ధరలు ఇచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా సాగు విస్తీర్ణంతోపాటు దిగుబడి కూడా అంతంత మాత్రమే ఉండడం వల్ల కాయగూరల కు విపరీతమైన డిమాండ్ పెరుగుతోంది. ఉమ్మడి అనంత జిల్లాలో సాధారణంగా 50 నుంచి 70 వేల హేక్టార్లలో కాయగూరలు సాగు చేసే పరిస్థితి ఉండేది. ఏడాది ఎండలు ఎక్కువగా ఉండటంతో పాటు ఎన్నికల కూడా రావడంతో సాగు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది. అరకొరసాగుచేసిన పంట మధ్యలోనే కోల్పోవలసిన పరిస్థితి వచ్చింది. కాయగూరలకు విపరీతమైన డిమాండ్ పెరగడం వల్ల అధిక ధరలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఆకాశాన్నంటిన ధరలు..

గత పది రోజులను పోల్చి చూస్తే ప్రస్తుతం కాయగూరల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యునికి అందనంత ఎత్తుకు ధరలు పెరిగిపోయాయి. పది రోజుల క్రితం రూ.200 నుంచి 250 రూపాయలు చెల్లిస్తే ఆ మధ్యతరగతి కుటుంబానికి వారానికి సరిపడే కాయగూరలు వచ్చే పరిస్థితి ఉండేది. ధరలు విపరీతంగా పెరగడంతో రూ. 600 నుంచి 700 రూపాయలు ఇచ్చినా కూడా ఇంటికి సరిపడా కాయగూరలు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. పచ్చిమిరపకాయలు పది రోజుల క్రితం కేజీ 40 రూపాయలు ఉండగా 100 రూపాయలకు చేరుకుంది. అలాగే బీన్స్ 60 రూపాయలు నుంచి రూ.200వరకు ధర పలుకుతోంది. వంకాయలు రూ. 30 నుంచి రూ60, టమోటా కిలో 20 రూపాయలు నుంచి 50 రూపాయలు, బీరకాయలు కిలో రూ40నుంచి రూ.80, చిక్కుడుకాయలు రూ.40నుంచి రూ.80, బెండకాయలు రూ30 నుంచి 50 రూపాయలు, క్యాప్సికం రూ.40 నుంచి 120 రూపాయలు, బీట్రూట్ రూ.30నుంచి 60 , కాకర రూ.40 నుంచి 70 , బంగాళదుంప రూ.40 నుంచి 60 రూపాయలు, ఉల్లిపాయలు కిలో 25నుంచి 40 రూపాయలు, అలాగే ఆకుకూర ధర కూడా విపరీతంగా పెరిగిపోయింది. పది రూపాయలకి మూడు కట్టలు ఆకుకూర ఇస్తుండగా, ప్రస్తుతం 20 రూపాయలకి మూడు కట్టలు తో సరి పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తోంది.

### ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి..

మన రాష్ట్రంలో కాయగూరల సాగు విస్తీర్ణం భారీగా తగ్గిపోవడంతో ఇతర రాష్ట్రాల వైపు ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకు ప్రధాన కారణం ఎండలు ఎక్కువగా ఉండడం పంటలకు అణువుగా ఉష్ణోగ్రత లేకపోవడం వల్ల పంటల సాగు పూర్తిగా తగ్గిపోయింది. దీంతో కర్ణాటక, మహారాష్ట్ర, వంటి ఇతర రాష్ట్రాల నుంచి కాయగూరలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దీంతో రవాణాచార్జీలో తో పాటు ప్రజలకు సరిపడా కాయగూరల ఉత్పత్తులు లేకపోవడం వల్ల అధిక ధరలు చెల్లించుకొని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో అధిక ధరలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### మరో నాలుగు నుంచి ఆరు వారాలు పాటు అధిక ధరలే ఉంటాయి.. వ్యాపారస్తులు

డిమాండ్కు తగ్గ దిగుబడులు తగ్గిపోవడంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పూర్తిగా ఆధారపడడం వల్ల కాయగూరల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. మరో నాలుగు నుంచి ఆరు వారాలు ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉండదని పలువురు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. తాము కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లి కాయగూరలు మొత్తాన్ని మొదట చెల్లిస్తే కానీ మనకు దొరికే పరిస్థితి ఉండదని వారు పేర్కొంటున్నారు. వాతావరణం చల్లబడి మన ప్రాంతంలో కూడా కాయగూరల సాగుబడి చేస్తే తగు ముఖం పట్టే అవకాశం ఉంటుందని అది జరగాలంటే ఒక నెల లేదా నెలన్నర పాటు కష్టాలు తప్పవన్నారు.

### కొనలేం తినలేము అన్నట్టుంది.. లక్ష్మీదేవి (గృహిణి)

కాయగూరల ధరలు చూస్తే మండిపోతున్నాయి. ఇంత ఆదాయం చూస్తే అంతంత మాత్రమే. బ్యాగు తీసుకుని మార్కెట్కు వెళ్లి ధరలు అడిగితే వారు చెప్పిన ధర చూస్తే మతిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. అలాంటి సామాన్యులు కాయగూరలు కొనాలంటేనే దిక్కులు తీసే పరిస్థితి ఏర్పడుతోంది.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అన్నదాన విరాళం స్వాహా

**-అడ్డంగా దొరికిపోయిన హుండీ వాచర్**
**-అవినీతి అక్రమాలకు నిలయంగా పెన్నహోబిలం క్షేత్రం**
**-ఆలయ అధికారి కనుసన్నల్లో అవినీతి తంతు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మొక్కుబడిగా కర్ణాటక కు చెందిన భక్తుడు అన్నదాన సేవ కోసం సమర్పించిన రూ.10వేల విరాళం ఆలయంలో పనిచేసే హుండీ వాచర్ స్వాహా చేసిన అవినీతి ఉదంతం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం బళ్ళారి గ్రామీణ ప్రాంతానికి చెందిన బ్యాంకు ఉద్యోగి వన్నూర్ స్వామి కుటుంబ సమేతంగా నరసింహస్వామి దర్శనార్థం శనివారం పెన్నహోబిలం సన్నిధికి చేరారు. స్వామివారికి తమ మొక్కు తీర్చుకునే తలంపుతో అన్నదాన సేవ పేరుతో రూ.10వేల విరాళం సమర్పించేందుకు ఆలయ ప్రాంగణం వద్ద అన్నదాన సత్రానికి చేరి ఆరా తీశారు. అక్కడ ఆలయంలో హుండీ వాచర్ గా పనిచేసే బోయ ధనుంజయను కలిసి సంప్రదించాడు. అన్నదాన నిర్వహణ బాధ్యత తానే చూసుకుంటానని, రూ.10వేల విరాళం నగదు తన బ్యాంకు ఖాతాకు ఫోన్ పే చేయాలని సూచించాడు. భక్తుడు వెంటనే బోయ ధనుంజయ వ్యక్తిగత ఖాతాకు సదరు నగదు ఫోన్ పే ద్వారా బదిలీ చేశాడు. కాస్త అనుమానానికి లోనైనా భక్తుడు దేవదాయ శాఖ కార్యాలయానికి చేరుకొని తాను అన్నదాన సేవకు విరాళంగా రూ.10వేలు ఇచ్చిన వివరాలను సిబ్బందికి వివరించారు. తనకు సంబంధిత రసీదును ఇవ్వాలని సిబ్బందిని కోరారు. తమకు ఇప్పటివరకు నగదు విరాళం అందలేదని, కానుకలు సమర్పించే భక్తులు కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎవరికి పడితే వారికి నగదు ఇస్తే రసీదు ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పారు. దీంతో కంగు తిన్న భక్తుడు ఆలయంలో జరుగుతున్న అవినీతి తంతుపై అసహనం వ్యక్తం చేశారు. అన్నదాన విరాళాన్ని అడ్డంగా కాజేసిన ధనుంజయ గతంలో గర్భగుడిలో ఉన్న హారతి పళ్లెంలో నగదును దొంగలిస్తూ కెమెరాకు చిక్కాడు. అప్పుడు విచారించి ఉన్నతాధికారులు ధనుంజయ ను సస్పెండ్ చేశారు. ఇటీవల గత మూడు నెలల క్రితం తిరిగి ఉద్యోగంలో చేరాడు. విధుల్లో చేరిన కొద్ది కాలానికే మరోసారి అడ్డంగా దొరికిపోయాడు. దీంతో గత కొంత కాలంగా ఆలయ ఆదాయాన్ని అడ్డంగా దోచేస్తున్నారని, స్వామి సొమ్ములు కాజేసిన ఘరానా దొంగలు మరికొందరు ఉన్నారన్న పుకార్లు షికార్లు కొడుతున్నాయి. పెన్నహోబిలం క్షేత్రం నిత్యం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని, ఆలయ ఆదాయాన్ని అడ్డంగా దోచేస్తున్న తంతులో ఆలయ కార్యనిర్వాహణ అధికారి పాత్ర లేకపోలేదని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయంలో జరిగే అవినీతి అక్రమాలపై పలు పత్రికల్లో కథనాలు వెలబడుతున్నా దేవదాయ శాఖ ఉన్నత స్థాయి అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడం ఏమిటని భక్తులు, దాతలు పెద్ద ఎత్తున అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రంలో జరిగే అవినీతి అక్రమాలపై దేవదాయ శాఖ అధికారులు సత్వర విచారణ జరిపి తెర వెనుక ఉన్న దోషులు ఎవరు నిజానిజాలు నిగ్గు తేల్చాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.




**ఫోన్‌పే కు బదిలీ అయిన అన్నదాన విరాళం స్క్రీన్ షాట్**

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు

## శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి**
**- తాడిపత్రి పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలచే కవాతు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** తాడిపత్రి పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ వి.షిమోషి ఆదేశాలతో శనివారం తాడిపత్రి పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, రూరల్ యు.పా.ఎస్ సి.ఐ లక్ష్మికాంతరెడ్డిల నేతృత్వంలో %జవాఖీ% బలగాలు కవాతులో పాల్గొన్నాయి. తాడిపత్రి పట్టణంలోని సి.బి రోడ్డు, పుట్లూరు రోడ్డు, సంజీవనగర్, కచేరి ఏరియా, గాజుల కిష్టప్ప వీధి, బి.హెచ్ మహల్ ఏరియా, అశోక్ పిల్లర్, బండా మసీద్, చిన్నబజార్, కటిక వీధుల గుండా కొనసాగింది. తాడిపత్రి పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉందని... ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటం చట్ట విరుద్ధమన్నారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.



## ఘనంగా గుమ్మయ్యగారిపల్లిలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కాలజ్ఞానం బోధకుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలను కంసాల అశోక్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు భజనలు చేశారు భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున దేవాలయం నిర్వాహకులు కంసాల అశోక్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు, భక్తులు, సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కంటి క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

### రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు, డా.ఎస్ నరసింహులు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కంటి క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి, లేనియెడల కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్. ఎస్. నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఎస్బిఐ కాలనీలోని మధు కన్ను వైద్యశాల లో ప్రపంచ కంటి క్యాన్సర్ (రెటీనా బ్లాస్టోమా) అవగాహన వారోత్సవాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మామూలుగా ప్రజలందరూ కూడా కంటికి క్యాన్సర్ ఉంటుందా అని ఆశ్చర్యపడతారని, శరీరంలో వెంట్రుకలు, గోళ్ళకు తప్ప మిగిలిన అన్ని అవయవాలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఎప్పుడైనా ఈ క్యాన్సర్ ఎక్కడైనా రావచ్చునని తెలిపారు. ఈ కంటి క్యాన్సర్ ముఖ్యంగా చిన్నపిల్లలకు అనగా పుట్టిన బిడ్డ నుండి రెండు సంవత్సరాల వయసు లోపల, ఐదేళ్ల వరకు, ఆడ మగ అనే తేడా లేకుండా రెండు కళ్ళకు రావచ్చునని తెలిపారు. తల్లిదండ్రుల నుండి వచ్చే జీన్స్ మార్పుల వలన పిల్లలు కూడా షోకే ప్రమాదం ఉందని తెలిపారు. కంటిలోని రెటీనా పొర నుండి వస్తు, రెటీనాలో ప్రారంభమై, కంటిలోని అన్ని భాగాలకు వ్యాపిస్తుందని, కంటి నరము ద్వారా మెదడుకు కూడా సోకుతుందని, అప్పుడు అది ప్రాణాంతకం అవుతుందని తెలిపారు. ఈ కంటి క్యాన్సర్ ను కంటి యొక్క నల్ల గుడ్డు లోని కంటిపాపలో తెల్లటి చుక్క గా కనిపిస్తుందని తెలిపారు. వీటిని ప్రథమంగా తల్లి గుర్తించే అవకాశం ఉంటుందని, గుర్తించిన వెంటనే కంటి డాక్టర్ని తప్పక సంప్రదించాలని తెలిపారు. కంటిలోని శుక్లము కూడా ఈ విధంగా కనిపిస్తుందని, కంటి డాక్టర్లు తేలికైన పరీక్షల ద్వారా ఈ క్యాన్సర్ ను గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. అధునాతనంగా సిటీ స్కానింగ్ ఎంఆర్ఐ స్కానింగ్ ల ద్వారా ఈ వ్యాధి వ్యాపించిన భాగాలను వెంటనే తెలుసుకునే అవకాశం, క్యాన్సర్ యొక్క స్థాయిని కూడా నిర్ధారించవచ్చునని తెలిపారు. నేడు ఈ క్యాన్సర్ ను చికిత్స పద్ధతిలో విప్లవాత్మకమైన మార్పుల వలన కంటిని తొలగించకుండా కంటి చూపును పునరుద్ధంప చేసే అవకాశం కూడా కలదని తెలిపారు. కంటిపట్ల అజాగ్రత్తగా ఉంటే "చావు తప్పి కన్ను మాత్రమే లొట్టు పడుతుందని" అన్న సామెత నిజమవుతుందని తెలిపారు. అందుబాటులో వివిధ చికిత్స పద్ధతులలో క్యాన్సర్ కు మందులు, లేజర్ చికిత్స, రేడియేషన్ చికిత్స లు ఫలించని ఎడల కంటిని తొలగిస్తారని, తొలగించిన తర్వాత కృత్రిమ కంటిని అమర్చుకోవచ్చునని తెలిపారు. చివరిగా కుశ మెరుపుగా తెలుపుతూ భయంకరమైన ఈ కంటికి క్యాన్సర్ స్వాభావికంగా దానికదే కరిగిపోయే అవకాశం కలదు అని, కానీ ఆ అవకాశం కోసం ఎదురుచూడడం ఏ మాత్రము సమంజసం కాదు అని స్పష్టం చేశారు.